ఘనంగా శ్రావణ్‌కుమార్ జన్మదినం

మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ జన్మదిన వేడుకలు డివిజన్ పరిధిలో గూడ్స్‌షెడ్ రోడ్డులోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శ్రావణ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, సతీశ్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబిహాబేగం, శిరిషాబాబురావు, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, నపారి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. **– మూసాపేట, ఏప్రిల్ 2**

బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా

కార్పొరేటర్ జగన్

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 2 : బీఆర్ఎస్‌లోనే తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ ప్రకటించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొందరు కార్పొరేటర్లు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగింది. కొందరు కార్పొరేటర్లు , డివిజన్ స్థాయి నాయకులు ఫోన్లోనూ స్పందించకపోవడం, రెండు రోజులపాటు అందుబాటులో స్థానికంగా పుకార్లు చక్కర్లు కొట్టాయి. దీంతో కార్పొరేటర్ జగన్ మంగళవారం ఓ ప్రకటనలో తాను ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తానని తెలిపారు. పార్టీ అధికారంలో లేకున్నా పార్లమెంటరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు. సోషల్‌మీడియాలో వచ్చే అబద్ధాలను పార్టీ శ్రేణులు నమ్మవద్దని కోరారు.

కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమిలేదు..

- మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- మల్కాజిగిరిలో బీఆర్ఎస్ విజయం తథ్యం
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న రాగిడి లక్ష్మారెడ్డి

బాలానగర్, ఏప్రిల్ 2 : ఆరు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని మల్లికార్జునకాలనీలోని స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయనతో పాటు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగిడి మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ అని, బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్ని గ్యారంటీలను అమలు చేయగలిగిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేస్తే అధోగతి తప్పదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినవారు పోటీ చేయడానికి మల్కాజిగిరి వేదికగా మారిందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి స్థానికుడు కాదని, స్థానికేతరులకు ఓటేస్తే అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు పని చేసే వారిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ విజయం తథ్యమన్నారు. అభివృద్ధి చేయడం బీఆర్ఎస్‌తోనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం మైనార్టీ నాయకులు సయ్యద్ ఎజాజ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బల్వంత్‌రెడ్డి, నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, హరినాథ్‌లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు. చిత్రంలో ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి తదితరులు

మూసాపేట, ఏప్రిల్ 2:కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి గెలిపించినట్టే మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని కూడా భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట డివిజన్ పరిధి గూడ్స్‌షెడ్ రోడ్డులోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మల్కాజిగిరి ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.... కేసీఆర్ సార్ కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, చేసిన మేలు గుర్తుండేలా ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై ఎన్నికలకు సిద్ధమవ్వాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఐదేండ్ల కాలంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులతో సోదరభావం పెంపొందుతుంది

ఎమ్మెల్యే వివేకానంద్

ఇఫ్తార్ విందులు మతసామరస్యం, సోదరభావాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరినగర్‌లో మంగళవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు జరిపి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావులశేషగిరితో పాటు స్థానిక బీఆర్ఎస్ నేతలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. **– దుండిగల్, ఏప్రిల్ 2**

■ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. **– దుండిగల్, ఏప్రిల్ 2**

■ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్, ఏప్రిల్ 2: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం ప్రతిఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. మంగళవారం డివిజన్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. అలాగే ఈ శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఇఫ్తార్ విందుకు హాజరుకానున్న నేపథ్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని కార్పొరేటర్ కోరారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

ఏఈఆర్‌వో అభిలాష

జేఎన్‌టీయూహెచ్‌లో ఎన్నికల శిక్షణా తరగతులను పరిశీలిస్తున్న ఏఈఆర్‌వో, జడ్పీ అభిలాష

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 2 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏఈఆర్‌వో, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అన్నారు. మంగళవారం జేఎన్‌టీయూహెచ్ ఆడిటోరియంలో జరిగిన కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ప్రొసీడింగ్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారుల ఎన్నికల శిక్షణా తరగతులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గానికి చెందిన ఎన్నికల నిర్వహణలో వివిధ అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు సోమవారం 749 మంది ప్రొసీడింగ్ అధికారులు పాల్గొనగా, మంగళవారం 649 మంది ప్రొసీడింగ్, 543 మంది అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో భారత ఎన్నికల సంఘం మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్‌ను ఎలా నిర్వహించాలి, ఎలా క్లియర్ చేయాలని, పోలింగ్‌కు ముందు, తర్వాత ఈవీఎంలను ఎలా సీజ్ చేయాలి, చట్టపరమైన కవర్‌ను ఎలా ప్యాక్ చేయాలి అనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో డీసీలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పీవో ఏపీవోలకు ముగిసిన ఎన్నికల శిక్షణ

శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జడ్పీ శబరీష్

మియాపూర్, ఏప్రిల్ 2: ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొననున్న పీవోలు, ఏపీవోలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రెండురోజుల శిక్షణ మంగళవారం ముగిసింది. ఇక్కడి వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో పీవోలు , ఏపీవోలు 751మంది శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా, శిక్షణ ముగింపు రోజున నియోజకవర్గ ఏఆర్‌వో, జడ్పీ స్నేహ శబరీష్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. పీవో, ఏపీవోల హాజరు తీరును పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు త్వరలో రెండో విడత శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధులపై పీవోలు, ఏపీవోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా విధుల నిర్వహణను చేపట్టాలని జడ్పీ స్నేహ సూచించారు. కాగా రెండు రోజుల శిక్షణలో భాగంగా.. తొలి రోజున 376 , రెండో రోజున 375 మంది పీవో, ఏపీవోలు శిక్షణకు హాజరయ్యారు. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్‌వో) శశాంక్, ఏఆర్‌వో స్నేహలు తొలిరోజు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు.

ఇన్‌కాయిస్‌లో స్వచ్ఛ భారత్...

స్వచ్ఛ భారత్‌లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేస్తున్న ఇన్‌కాయిస్ ఉద్యోగులు

దుండిగల్, ఏప్రిల్2: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్ సమీపంలోని ఇన్‌కాయిస్(భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం)లో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌కాయిస్‌కు చెందిన శాస్త్రవేత్తలు, ఉద్యోగులు పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.బాలకృష్ణనాయర్, డా.సుధీర్‌జోసేఫ్, వెంకటేశేషు, అడ్మిన్ అధికారి నాగేశ్వర రావు, సుబ్రమణ్యం, దేవేంద్రకుమార్, డి.ప్రసాద్, సుహాసిని, కేజీ.సంధ్య, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

■ క్రోధి నామ నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో క్రోధి నామ నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ ఎస్.అనంత లక్ష్మి, డాక్టర్ కావూరి శ్రీనివాస్, ప్రముఖ సినీ నటులు జేఎల్ శ్రీనివాస్ సహా ఇతర ప్రముఖులు నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల నిపుణులు వివేకానంద్, పారిశ్రామికవేత్త గర్నెపూడి రాధాకృష్ణ మూర్తి, సత్యం స్వామి, కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు సుధాకర్, నర్సింహారావు, శంకర్, కరుణాకర్, లక్ష్మీనారాయణ,శ్రీనివాస్, రామచంద్రరావు , మహిళా ప్రతినిధులు భువనేశ్వరి, వెంకటరమణి, కల్యాణి, కందాళ జయశ్రీ, పరమేశ్వరి, పద్మావతి, మియాపూర్ సంఘం ప్రతినిధులు సోమయాజులు, పీఆర్‌కే మూర్తి పాల్గొన్నారు. **– మియాపూర్, ఏప్రిల్ 2**

ఓటరు అవగాహన కార్యక్రమం

మియాపూర్, ఏప్రిల్ 2:ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ సర్కిల్ కొత్తగూడలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్కులో వాకర్స్‌తో ఎన్నికలలో ఓటు వేస్తామని ప్రతిన చేయించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిబ్బంది అవగాహన కల్పించారు.

సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి



శేరిలింగంపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ పాపన్న చౌరస్తాలో పాపన్న గౌడ్ కాంస్య విగ్రహానికి గౌడ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. సబ్బండ వర్ణాలను ఏకం చేసిన వీరుడు పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం స్టీరింగ్ కమిటీ సహా ప్రధాన యువజన కమిటీ ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నేతలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. **– మియాపూర్, ఏప్రిల్ 2**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ కార్యాలయంలో మంగళవారం నివాహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సబ్బండ వర్ణాలను ఏకం చేసి పోరాడిన ధీరుడన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్ , శివరాజ్ గౌడ్, పాండు గౌడ్, పోశెట్టి, రాములు, వెంకటేశ్, భాస్కర్, బాలస్వామి, యాదగిరి, రాజు, మల్లేశ్, మోజెస్ పాల్గొన్నారు. **– మియాపూర్, ఏప్రిల్ 2**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను కలిసిన బీఆర్ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలు

దుండిగల్,ఏప్రిల్ 2:ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్‌లోని కార్యాలయంలో కౌన్సిలర్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 : నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్, కుత్బుల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కూన గౌరీశ్ గౌడ్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికల కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు మంగళవారం కేఎం గౌరీశ్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షుడు గడేల వెంకటేశ్ నాయీ, ప్రధాన కార్యదర్శి వీఎస్ఆర్ వెంకటేశ్ నాయీ, చైర్మన్ గడ్డం రవీందర్, సలహాదారులు కోటి, కోశాధికారి పెద్ద బాలేశ్వర్, ఉపాధ్యక్షుడు రమేశ్, యూత్ ప్రెసిడెంట్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 2: మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం అంజయ్యనగర్‌లోని మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రంజాన్ వేడుకలు, ఇఫ్తార్ విందులను నిర్వహించామని తెలిపారు. మైనార్టీలను అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. మైనార్టీల కోసం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ యూసుఫ్ పాషా, సయ్యద్ నయీమ్, షాకత్ సద్దాం, సయ్యద్ జహీర్, చందు, రాజు నాయక్, జైసింగ్, ఎండీ అజామ్, జహంగీర్ బీ, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని గృహిణి ఆత్మహత్య

కొండాపూర్, ఏప్రిల్ 2 : భార్యాభర్తల మధ్య వివాదంతో మనస్థాపానికి లోనైన భార్య ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం...చందానగర్ హుడా కాలనీ వర్మ హైట్స్‌లో నివాసం ఉండే రమేశ్, దమ్ము మాధురి లత(36) డబ్బుల విషయంలో గొడవ పడ్డారు. దీంతో మనస్థాపానికి లోనైనా మాధురిలత ఈనెల 1న ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మాధురి లత సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మాదాపూర్, ఏప్రిల్ 2 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మంగళవారం మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన ప్రకారం.. ఈనెల 2న సాయంత్రం 5:30 గంటలకు కొండాపూర్ ఆర్‌టీఓ కార్యాలయం సమీపంలోని టెంపుల్ పక్కన ఫుట్‌పాత్‌పై ఓ గుర్తు తెలియని వ్యక్తి (40-60)చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. చామనచాయ రంగు, మృతుడి కుడికాలు యొక్క బొటన వేలులేదు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

దుండిగల్, ఏప్రిల్2: కడుపునొప్పి తాళలేని ఓ యువతి ఆత్మహత్యకు యత్నించింది.దీంతో దవాఖానలో చేర్పించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈసంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఏపీకి చెందిన షేక్‌రిజ్వాన కుటుంబం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లే అవుట్ కాలనీలో స్థిరపడింది. వీరి కూతురు షేక్ షనా(21) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతుంది. అయితే షనా నెలసరి సమయంలో విపరీతంగా కడుపునొప్పితో బాధపడుతుండేది. ఈ నేపథ్యంలో గత నెల 25వ తేదీన స్నేహితులతో బయటకు వెళ్లిన షనాకు మళ్లీ కడుపునొప్పి రావడంతో భరింపలేక ఓ గుర్తు తెలియని మందు తాగింది. అదేరోజు రాత్రి కుటుంబసభ్యులు ఏపీలోని చిలుకలూరిపేటకు వెళ్లారు. అనంతరం షనాను అక్కడే ఉంచి మిగతా కుటుంబసభ్యులు తిరిగి నిజాంపేట్‌కు చేరుకున్నారు. గత నెల 29న షనాకు వాంతులు కావడంతో అక్కడే ఉన్న కొమ్మినేని వైద్యశాలలో చేర్పించారు. వారి సూచన మేరకు ఇతర మెరుగైన వైద్యశాలల్లో చేర్పించారు. చివరకు ఈనెల 1వ తేదీన ఆమెను నగరంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో షనా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం

ప్రణవ్(ఫైల్)

దుండిగల్, ఏప్రిల్2: ఉద్యోగం వెతుక్కునేందుకు బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్,శుభశ్రీనగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, మార్కెట్ రోడ్డులో నివాసముంటున్న శ్రీకాంత్ బాబు పెద్ద కొడుకు వంగాల శ్రీసాయి ప్రణవ్ (25) చదువు పూర్తి చేసి గత కొంతకాలంగా ఉద్యోగాన్వేషనలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో బయటకు వెళ్లిన శ్రీసాయి ప్రణవ్ రాత్రి వరకు తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో ఆరా తీసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో మంగళవారం శ్రీకాంత్‌బాబు సూరారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోటీ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు

మాదాపూర్, ఏప్రిల్ 2: సినాప్స్ ఒలంపియాడ్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో నారాయణ హైటెక్ సిటీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం విద్యార్థులకు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం గోపాల్‌రెడ్డి విచ్చేసి పాఠశాల ప్రధానోపధ్యాయురాలు రోహిణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీఎం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటువంటి పోటీలతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగడంతో పాటు ఇతర పోటీల్లో సైతం ఉత్సాహంగా పాల్గొనేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఇందులో వివిధ అంశాలతో పోటీ పరీక్షలు నిర్వహించగా అత్యధిక బహుమతులు గెలుచుకున్న ఘనత నారాయణ ఉన్నత పాఠశాల హైటెక్ సిటీ విద్యార్థులకు దక్కడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం డీజీఎం గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది.

రెసిడెన్షిల్ ప్రాంతంలో అక్రమ బ్లాస్టింగ్‌లు

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు
డిటోనేటర్లు, కాంప్రెషర్ బండి స్వాధీనం

దుండిగల్, ఏప్రిల్2: రెసిడెన్సియల్ జోన్‌లో అక్రమంగా బ్లాస్టింగ్‌లు జరుపుతున్న వారిపై బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలం నుంచి డిటోనేటర్లు, జిలేటిన్ స్టిక్స్, కాంప్రెషర్ బండితో పాటు హిటాచీ వాహనాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపేట్ మున్సిపల్ కార్ప